RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ   సంపుటి : 13   సంచిక : 278   ఆదివారం, మార్చి 01 2026,   పేజీలు - 8   వెల : 3/-




## కాకినాడ జిల్లాలో భారీ పేలుడు..

# 21 మంది మృతి..?

**కాకినాడ జిల్లా :** ఏపీలోని కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెం-జి.మే డుపాడు మధ్య భారీ పేలుడు సంభవించింది. ఒక బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడులో 18 మందికిపైగా మరణించినట్లు సమాచారం. మరో ఐదుగురు గాయపడ్డారు. వారిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. శనివారం మధ్యాహ్నం ఈ ఘటన జరిగింది.ఘటనా స్తలంలో ఇంకా భారీగా మంటలు ఎగసిపడుతున్నాయి. ప్రమాద స్థలంలో ఇంకొందరు చిక్కుకున్నట్లు తెలుస్తోంది. ఇది స్తానికుల నుంచి అందిన ప్రాథమిక సమచారం. అయితే, మృతులు, క్షతగాత్రుల విషయంలో అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది. పేలుడు ధాటికి మృతదేహాలు పొలాల్లోకి ఎగిసిపడ్డాయి. అక్కడ పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. ఇంకా మంటలు అదుపులోకి రాలేదు. మృతుల్లో ఎక్కువ మంది మహిళలే ఉన్నట్లు తెలుస్తోంది. పేలుడు సమయంలో అక్కడ 20 మందికిపైగా కార్మికులు ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. పేలుడు ప్రభావంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో దట్టమైన పొగ అలుముకుంది. ఇంకా పేలుడు కొనసాగుతోంది. పరిమితికి మించి బాణాసంచా తయారు చేయడం వల్లే ఈ ఘటన అని ప్రాథమిక అంచనా.స్థానిక పెదపూడి రోడ్డులోని పొలాల్లో అడపా నాని కుటుంబ సభ్యులు ఒక బాణాసంచా తయారీ కేంద్రం నిర్వహిస్తున్నారు. శనివారం మధ్యాహ్నం ఈ తయారీ కేంద్రంలో పేలుడు సంభవించింది. పేలుడు పదార్థాలు అక్కడే ఉండటంతో మంటలు ఎగసిపడుతున్నాయి.



సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. మంటలు అదుపులోకి తేవడం కష్టంగా మారింది. భారీ పేలుడు శబ్దాలు రావడంతో స్తానికులు భయాందోళనకు గురయ్యారు.

## దేశవ్యాప్తంగా HPV వ్యాక్సినేషన్ ప్రారంభించిన ప్రధాని మోదీ




**న్యూ ఢిల్లీ :** దేశంలో మహిళల ఆరోగ్య పరిరక్షణ దిశగా కేంద్ర ప్రభుత్వం నేడు ఒక చారిత్రాత్మక అడుగు వేస్తోంది.ప్రాణాంతకమైన సర్వైకల్ క్యాన్సర్ (గర్భాశయ ముఖద్వార క్యాన్సర్) బారి నుండి బాలికలను రక్షించేందుకు ఉద్దేశించిన ఉచిత హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకా పంపిణీ కార్యక్రమం (ఫిబ్రవరి 28, శనివారం) దేశవ్యాప్తంగా ప్రారంభం కానుంది. రాజస్థాన్‌లోని అజ్మీర్ వేదికగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ బృహత్తర వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను లాంఛనంగా ప్రారంభించనున్నారు.ప్రధాని మోదీ అజ్మీర్‌లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం, అన్ని రాష్ట్రాల్లోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఇంకా ఎంపిక చేసిన పాఠశాలల్లో ఈ వ్యాక్సినేషన్ ప్రక్రియ కొనసాగుతుంది.

## విద్యా కమిషన్ సిఫారసులతో పేద విద్యార్థులు విద్యకు దూరం



**హైదరాబాద్, ఫిబ్రవరి 28 :** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా కమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలని ఎద్దేవా చేశారు. విద్యారంగ అభ్యున్నతి కోసం సిఫారసులేవి? అని ప్రశ్నించారు. టీచర్ల జీతాలను తగ్గించాలని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. విద్యావేత్తలు లేని విద్యా కమిషన్ ఇదని విమర్శించారు. ఇవాళ(శనివారం) హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. అర్బన్ నక్సలైట్ ఆధ్వర్యంలో వేసిన కమిషన్‌కు విలువేముంది..? అని నిలదీశారు.పేద విద్యార్థులు విద్యకు దూరం..విద్యాశాఖకు మంత్రి లేరనే విషయాన్ని కూడా గుర్తించని కమిషన్ ఎందుకు? అని బండి సంజయ్ ప్రశ్నల వర్షం కురిపించారు. చాక్ పీసులకు పైసల్లేక, స్కావెంజర్లు లేక స్కూళ్లు అల్లాడుతుంటే పరిష్కార మార్గాలు చూపరా..? అని ఫైర్ అయ్యారు. కనీస ఉత్తీర్ణత మార్కులను 35 నుంచి 45కు పెంచడం దుర్మార్గమని అన్నారు. పేద విద్యార్థులు స్కూల్ స్థాయిలోనే ఫెయిలై ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలతో, విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను తీసుకోకుండా రూపొందించిన ఏకపక్ష నివేదిక ఇదని ధ్వజమెత్తారు.ఉపాధ్యాయులకు అవమానం..ఉపాధ్యాయులను విద్యా కమిషన్ అవమానించిందని బండి సంజయ్ మండిపడ్డారు. స్థానిక పరిస్థితులను పట్టించుకోకుండా విదేశాల్లో తిరిగి నివేదిక ఇస్తే ఒరిగేదేముంది..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఉపాధ్యాయులారా...మీకు అండగా బీజేపీ ఉంటుందని భరోసా కల్పించారు. ఇళ్ల కూల్చివేతలో రేవంత్‌రెడ్డికి గిన్నిస్ రికార్డు ఖాయమని ఎద్దేవా చేశారు. మావోయిస్టుల విషయంలో రేవంత్‌రెడ్డిది ద్వంద్వ వైఖరి అని ఆగ్రహించారు. అర్బన్ నక్సలైట్లను కమిటీల్లో వేస్తారని... లొంగిపోయిన మాజీలను ప్రోత్సహిస్తున్నారని బండి సంజయ్ దుయ్యబట్టారు.

# నిర్ణీత సమయంలో ఫైల్ క్లియర్ కావాల్సిందే

## అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 28 :** ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక పేరుతో 99 రోజుల కార్యాచరణ ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (జవీ =వఝుత్ష్ర =వఞఞ) వ్యాఖ్యానించారు. మార్చి 4వ తేదీన జరిగే కలెక్టర్ల సమావేశంలో అందరి పని తీరుపైన మాట్లాడతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేక లోగో తయారు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏఐ సమావేశం నిర్వహణపై కొన్ని విమర్శలు వచ్చాయని.. కానీ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ అందరి దృష్టిని ఆకర్షించిందని తెలిపారు. ఇవాళ (శనివారం) సచివాలయంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో సీఎం రేవంత్‌రెడ్డి సవ రావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు.ప్రణాళికాబద్ధంగా జీహెచ్‌ఎంసీని మూడు కార్పొరేషన్‌లుగా విభజించామని అన్నారు. కోర్ అర్బన్ రీజియన్‌లో చేపట్టాల్సిన కార్యాచరణపై అధికారులు దృష్టి పెట్టాలని ఆదేశించారు. ప్యూర్ అర్బన్ రీజియన్ 10 వేల చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉందని.. ఇక్కడ మాన్యుఫాక్చరింగ్ రంగం విస్తరించాలని తెలిపారు. పారిశ్రామికీకరణలో తెలంగాణ.. దేశానికే ఆదర్శంగా ఉండాలని.. దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని దిశానిర్దేశం చేశారు.శాఖలపై అవగాహన ఉండాలి..'సేవా రంగంలో వస్తున్న పెను మార్పులను పరిగణనలోకి తీసుకోవాలి. శాఖలపై ప్రతి ఒక్కరికీ సంపూర్ణ అవగాహన ఉండాలి. శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జాబితా సిద్ధం చేయాలి. ప్రభుత్వ కార్యాలయాలు.. అద్దె భవనాల్లో ఉండడానికి వీలు లేదు. ప్రతి శాఖకూ సొంత



భవనం ఉండాలి.. బడ్జెట్ ప్రతిపాదనలో వీటిని చేర్చాలి. కేంద్ర ప్రాయోజిత పథకాలపై ప్రతి శాఖ దృష్టి పెట్టాలి.. అధికారులు అప్రమత్తంగా ఉండాలి. సర్వీస్ సెక్టార్‌ను పూర్తిగా ప్రక్షాళన చేయాలి.. ఆన్‌లైన్ విధానంలో అన్ని పనులూ జరిగేలా చూడాలి. ఈ ఫైల్ విధానం ఉండాలి. నిర్ణీత సమయంలో ఫైల్ క్లియర్ కావాల్సిందే. వివిధ కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలు , పెట్టుబడులు గ్రౌండ్ కావాలి. పాత కాలం సర్వర్లను అప్‌డేట్ చేసుకోవాలి. సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలి.. ఇందులో సాంకేతికతను వినియోగించుకోవాలి. నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందాలి. 30 వేల ఎకరాల్లో నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీపై దృష్టి పెట్టాలి. ఫ్యూచర్ సిటీ దేశ ఆర్థిక స్థితినిని మార్చబోతోంది' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

డిజిటల్ గవర్నెన్స్‌పై దృష్టి పెట్టాలి..మూసీనది పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నామని.. ఇక్కడ వచ్చే మార్పులను ప్రజలకు వివరించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. 'డిజిటల్ గవర్నెన్స్‌పై దృష్టి పెట్టాలి. నాణ్యమైన విద్యను అందించడంపై దృష్టి సారించాలి. వంద నియోజకవర్గాల్లో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభించబోతున్నాం. ప్రభుత్వ విద్యను ప్రక్షాళన చేస్తాం. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సేవలు మెరుగుపడాలి. ప్రాంతాల వారీగా మెడికల్ డేటా తయారు చేయాలి. ప్రతి సెక్రటరీ తమ శాఖలల్లో బెస్ట్ ప్రోగ్రామ్‌ను డిజైన్ చేసుకోవాలి. మార్చి 6వ తేదీ నుంచి 99 రోజుల ప్రణాళిక జూన్ 12వ తేదీ వరకు జరగబోతుంది. జూన్ 2వ తేదీ వరకు ప్రతి ఆఫీస్ పరిశుభ్రంగా కావాల్సిందే. జూన్ 2వ తేదీ తెలంగాణకు పండుగ.. పండుగను అంతా ఘనంగా జరుపుకోవాలి. మార్చి 6వ తేదీ నుంచి జూన్ 12వ తేదీ వరకు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం. ప్రతి అధికారి ఈ కార్యక్రమంలో పాల్గొనాలి.. మినహాయింపులు ఉండవు. శాఖల మధ్య ఉండాలి. ప్రతి ఎన్నికలో ప్రజలు నాకు కావాల్సిన బలాన్ని ఇచ్చారు. ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మనం ప్రజలకు మంచి చేయాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## కోకాపేటలో రాజశ్యామల ఆలయాన్ని ఖాళీ చేయించేందుకు యత్నం.



**రంగారెడ్డి, ఫిబ్రవరి 28:** కోకాపేట్ నియోపోలిస్‌లోని విశాఖ శారదా పీఠంలో రాజశ్యామల అమ్మవారి ఆలయాన్ని ఖాళీ చేయించేందుకు రెవెన్యూ అధికారులు, పోలీసులు చేరుకున్నారు. దీంతో ఆలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సంఘటనపై బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. (శనివారం) ఉదయమే మాజీ మంత్రి ఆలయం వద్దకు చేరుకున్నారు. పీఠం నిర్వాహకులను భయాందోళనలకు గురిచేస్తున్నారని హరీశ్ రావు విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో కూల్చడం తప్ప మరో పని లేదని ఆయన మండిపడ్డారు. ఖమ్మంలో పేదల ఇండ్లు కూల్చారని.. ఇప్పుడు హైదరాబాద్‌లో శారదా పీఠం కూలుస్తున్నారని ఫైర్ అయ్యారు. మైనింగ్ కోసం సీఎం మేనల్లుడికి భూములు కేటాయించారని, సీఎం అల్లుడికి ఇవ్వడానికి 17 ఎకరాలు దొరికాయని ఆయన అన్నారు. శారదా పీఠానికి కేటాయించిన రెండు ఎకరాలు ఎందుకు లాక్కుంటున్నారని ప్రశ్నించారు. రాత్రి 11 గంటలకు పోలీసులు, ఎమ్మార్వో వచ్చారని.. తాను ఉదయం 8 గంటలకే స్థలానికి చేరుకున్నానని హరీశ్ రావు చెప్పారు. తాను వచ్చేసరికి పోలీసులు, ఎమ్మార్వో, ఆర్ఐ వెళ్లిపోయారని వ్యాఖ్యానించారు.కేసీఆర్ హయాంలో మఠానికి భూములు కేటాయించారనే కక్షతో ఇలాంటి చర్యలు తీసుకుంటున్నారని మాజీ మంత్రి ఆరోపించారు. సీఎంకు దేవుడు మీద నమ్మకం లేకపోవచ్చని.. మంత్రి శ్రీధర్ బాబు అయినా చెప్పాలి కదా అని ప్రశ్నించారు. ఇక్కడ పూజలు చేయొద్దని పోలీసులు ఎలా ఆపుతారు అంటూ మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఢిల్లీ మద్యం కేసుతో రాజకీయంగా నష్టపోయాం కానీ చివరికి గెలిచేది సత్యమే



**హైదరాబాద్ :** ఢిల్లీ మద్యం కేసు కారణంగా గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ రాజకీయంగా తీవ్రంగా నష్టపోయిందని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ఈ కేసు కేవలం రాజకీయ కక్షతో అల్లిన కుట్ర అని, దీని వల్ల పార్టీ ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ కవితకు కోర్టులో న్యాయం జరగడం పట్ల స్పందిస్తూ, త్వరలోనే తమ పార్టీ నేతలపై ఉన్న మిగతా అబద్ధపు కేసులు కూడా వీగిపోతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.మద్యం కుంభకోణం అనే పేరుతో ఢిల్లీలోని కేజ్రీవాల్ ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురిచేయడమే కాకుండా, తెలంగాణలో బీఆర్ఎస్ ను బలహీనపరచడానికి ప్రత్యర్థి పార్టీలు దీనిని ఒక అస్త్రంగా వాడుకున్నాయని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీలు బాధ్యతారహితంగా చేసిన ఆరోపణల వల్ల ప్రజలు తప్పుదోవ పట్టారని ఆయన పేర్కొన్నారు. నిజం నిలకడ మీద తెలుస్తుందని, కానీ ఈ లోపు జరిగిన ప్రచారం వల్ల పార్టీకి కోలుకోలేని రాజకీయ నష్టం జరిగిందని ఆయన వివరించారు.నేటి రాజకీయాల్లో సాక్ష్యాల కంటే ఆరోపణలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని, న్యాయ ప్రక్రియ కంటే మీడియాలో వచ్చే కథనాలే ప్రజల అభిప్రాయాలను ప్రభావితం చేస్తున్నాయని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యర్థులను అణచివేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఇలాంటి కుట్రలకు పాల్పడుతోందని విమర్శించారు. అయితే, అంతిమంగా న్యాయమే గెలుస్తుందని, కవితపై వచ్చిన ఆరోపణలు అవాస్తవమని కోర్టు తీర్పుల ద్వారా స్పష్టమవుతోందని ఆయన స్పష్టం చేశారు.మరోవైపు బీఆర్ఎస్ సీనియర్ నేత వినోద్ కుమార్ కూడా ఈ అంశంపై స్పందిస్తూ, తమ పార్టీ అధినేత కేసీఆర్ ముందుగా చెప్పినట్లుగానే కవిత ఈ కేసు నుండి 'కడిగిన ముత్యంలా' బయటకు వస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. కేజ్రీవాల్, మనీష్ సిసోడియా వంటి నాయకులపై పెట్టిన కేసులు కూడా రాజకీయ ప్రేరేపితమైనవేనని ఆయన అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం దర్యాప్తు సంస్థలను వాడుకోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని ఆయన హితవు పలికారు.

## 'హెచ్‌పీవీ' వ్యాక్సినేషన్ డ్రైవ్‌కు శ్రీకారం చుట్టిన తెలంగాణ ప్రభుత్వం




**హైదరాబాద్, ఫిబ్రవరి 28:** మహిళల ప్రాణాలను హరిస్తున్న గర్భాశయ క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) నివారణ దిశగా తెలంగాణ ప్రభుత్వం శనివారం హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సిన్ పంపిణీకి శ్రీకారం చుట్టింది. హైదరాబాద్‌లోని కింగ్ కోఠి హాస్పిటల్‌లో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను ప్రారంభించారు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఆడబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, కాలుష్యం కారణంగా దేశవ్యాప్తంగా క్యాన్సర్ మహమ్మారి కోరలు చాస్తోంది. దురదృష్టవశాత్తు, మన రాష్ట్రంలో కూడా ఏటా 55,000 నుండి 60,000 క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి. రాబోయే ఐదేళ్లలో ఈ సంఖ్య మరో 10% పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కేన్సర్ వైద్య సేవలు కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా, ములుగు, ఆదిలాబాద్ వంటి మారుమూల జిల్లాల్లో కూడా ఇప్పుడు కీమోథెరపీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చాం. దేశంలో మహిళల్లో వచ్చే క్యాన్సర్లలో సర్వైకల్ కేన్సర్ రెండవ స్థానంలో ఉంది. మన రాష్ట్రంలో ఏటా సగటున 3,200 మంది మహిళలు ఈ క్యాన్సర్ బారిన పడుతున్నారు. ఈ క్యాన్సర్ 99.7% మంది పేషెంట్లకు హ్యూమన్ పాపిలోమా అనే వైరస్ వల్లే వస్తుంది. వైరస్‌ను అంతం చేయడానికే.. ఈ రోజు కేంద్ర ప్రభుత్వ సహకారంతో, రాష్ట్రవ్యాప్తంగా హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్ కు శ్రీకారం చుట్టాం. కానీ, ప్రభుత్వం దీనిని పూర్తిగా ఉచితంగా అందిస్తోంది. నేటి నుంచి 3 నెలల వరకూ వ్యాక్సినేషన్ కార్యక్రమం కొనసాగనుంది. నెల రోజుల వరకూ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్స్, ఏరియా హాస్పిటల్స్, కమ్యునిటీ హెల్త్ సెంటర్లతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ టీకా లభిస్తుంది. త్వరలోనే పీహెచ్‌సీల్లో కూడా అందుబాటులోకి తీసుకొస్తాం. తల్లిదండ్రులందరికీ నా విజ్ఞప్తి. మీ ఇంట్లో 14 ఏళ్ల ఆడబిడ్డ ఉంటే, వెంటనే ముందుకు వచ్చి ఈ టీకా ఇప్పించండి. మన ఆడబిడ్డల భవిష్యత్తును, తద్వారా తెలంగాణ భవిష్యత్తును కాపాడుకుందాం' అని అన్నారు.

## కాంగ్రెస్ దేశ ప్రతిష్ఠను దిగజార్చుతోంది

- ముస్లిం లీగ్‌లా ద్వేషపూరిత రాజకీయాలు చేస్తోంది



**హైదరాబాద్, ఫిబ్రవరి 28:** ఏఐ సమ్మిట్‌లో యూత్ కాంగ్రెస్ చొక్కాలు విప్పి చేపట్టిన నిరసనలపై ప్రధాని నరేంద్ర మోదీ శనివారం మండిపడ్డారు. కాంగ్రెస్ ఇప్పుడు 'ముస్లిం లీగ్-మావోయిస్ట్ కాంగ్రెస్'గా మారిందని, దేశప్రతిష్ఠను దిగజార్చేందుకు ఎక్కడ వీలైతే అక్కడ చొరబడేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు.రాజస్థాన్‌లోని అజ్మీర్ కాయద్ విశ్రామ్ స్థల్‌లో జరిగిన ర్యాలీలో మాట్లాడిన ఆయన కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు."భారతదేశంపై ముస్లిం లీగ్‌కు ఉన్న విద్వేషమే దేశ విభజనకు కారణమైంది. నేడు కాంగ్రెస్ కూడా అదే రీతిలో వ్యవహరిస్తోంది. యూత్ కాంగ్రెస్ నేతలు చొక్కాలు విప్పి ఏఐ సమ్మిట్?లో నిరసనలు వ్యక్తం చేశారు. వాస్తవానికి వాళ్లు విదేశీ ప్రతినిధుల ముందు భారతదేశాన్ని అవమానించడానికి నాటకాలు ఆడారు. ఏఐ సమ్మిట్?ను చూసి దేశ ప్రజలు గర్వపడుతూ ఉంటే, కాంగ్రెస్ మాత్రం విదేశీ అతిథుల ముందు దేశాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నించింది. కాంగ్రెస్ దేశవ్యాప్తంగా వరుసగా ఎన్నికల్లో ఓడిపోతోంది. ఆ కోపంతోనే దేశ ప్రతిష్టను దెబ్బతీస్తూ ప్రతీకారం తీర్చుకుంటోంది. 'మరోవైపు 'మావోయిస్టులు కూడా భారతదేశ శ్రేయస్సును, మన రాజ్యాంగాన్ని, మన విజయవంతమైన ప్రజాస్వామ్యాన్ని చూసి అసూయ పడతారు. వారు మనపై దాడులు చేస్తారు.కాంగ్రెస్ చేసిన తప్పులను దేశం ఎన్నటికీ క్షమించదని, దేశాన్ని అప్రతిష్ఠపాలు చేయడం, సాయుధ దళాలను బలహీనపరచడం ప్రతిపక్ష పార్టీకి పాత అలవాటేనని ప్రధాని అన్నారు. 'మన సాయుధ దళాలు తమ పరాక్రమంతో ప్రపంచ గుర్తింపు పొందాయి. కానీ కాంగ్రెస్ నేతలు, మన ప్రత్యర్థుల తప్పుడు ప్రచారాలనే పదేపదే వినిపించారు. దేశానికి ఏది మంచిదో, దేశానికి, పౌరులకు ఏది ప్రయోజనకరమో కాంగ్రెస్ వాటన్నింటినీ వ్యతిరేకిస్తుంది. అందుకే ఈ రోజు దేశం కాంగ్రెస్?కు తగిన బుద్ధి చెబుతోంది' అని మోదీ పేర్కొన్నారు.

# జిల్లా స్థాయి వికసిత్ భారత్ విజేతలు





**సదాశివపేట వాసవి తెలంగాణ న్యూస్**
సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ సహకారముతో జాతీయ సేవా పథకం మరియు మేరా యువభారత్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జిల్లాస్థాయి వికసత్యభారత్ యూత్ పార్లమెంటులో నైపుణ్యము కలిగిన వారిని విజేతలుగా ఎంపిక చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ మరియు జిల్లా మై భారత్ యువజన అధికారి రంజిత్ రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపినారు.తారా కళాశాలలో నిన్న అనగా 27వ తేదీ నాడు ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు అయిన సందర్భంగా భారత ప్రజాస్వామ్యముపై దాని ప్రభావము అనే అంశంపై జిల్లాస్థాయి వికసిద్భారత్ యూత్ పార్లమెంటులో 400కు పైగా యువత రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, అందులో ప్రత్యక్షంగా 62 మంది పై అంశముపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడం జరిగిందని తెలిపినారు. ఈ కార్యక్రమము యొక్క ప్రధాన ఉద్దేశం యువతలో చైతన్యాన్ని నింపడం, సామాజిక సమస్యల పట్ల వారిలో అవగాహనను పెంచడం, దేశ అభివృద్ధిలో యువత భాగస్వామ్యాన్ని పెంపొందించడం అని తెలిపినారు. ఈ జిల్లా స్థాయి కార్యక్రమములో మొదటి ఐదు స్థానాలలో తరుణ శ్రీ, బిఏ ద్వితీయ ,ఏపీజే అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పటాన్చెరువు; సదా బేగం, బీ.కాం. ప్రథమ, ఆచార్య డిగ్రీ కళాశాల జహీరాబాద్ శ్వేతా కుమారి సంగారెడ్డి మహిళా డిగ్రీ కళాశాల మెహరీన్, బీ.ఎస్సీ. ప్రథమ ఆచార్య డిగ్రీ కళాశాల, జహీరాబాద్ ఆర్.రేఖ బి.ఏ. ప్రథమ,తారా ప్రభుత్వ కళాశాల మొదటి ఐదు స్థానాలలో నిలిచినారని వీరు రాష్ట్రస్థాయిలో జరిగే రాష్ట్ర వికసిద్భారత్ యూత్ పార్లమెంటులో పాల్గొంటారని పేర్కొన్నారు.తమ కళాశాలకు మొట్టమొదటిసారిగా ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని నిర్వహించుటకు ఎంపిక చేసిన తెలంగాణ ఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టర్ రామకృష్ణ సార్ ఉస్మానియా విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు సార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి అన్ని రకాలుగా సహకారాలు అందించి, ఆర్థిక సహకారాన్ని అందించిన మైభారత్ సంగారెడ్డి జిల్లా యువజన అధికారి రంజిత్ రెడ్డి ప్రోగ్రాం అధికారి కిరణ్ కుమార్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు.

# ప్రభుత్వ హాస్పిటల్స్ లో కార్పోరేట్ స్థాయి వైద్యాన్ని అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం :

## - కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**వస్తావ తెలంగాణా కంటోన్మెంట్ /.**కంటోన్మెంట్ నియోజకవర్గం లోని తిరుమలగిరి లాల్ బజార్ ప్రాంతానికి చెందిన సత్యనారాయణ గౌడ్ సతీమణి రమాదేవి గారు అనారోగ్యానికి గురై నిమ్స్ హాస్పటల్ లో చేరడంతో వారికి వైద్యులు అత్యవసరంగా ఆపరేషన్ చేయాలని చెప్పారు. రమాదేవి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే శ్రీగణేష్ ను సంప్రదించడంతో ఎమ్మెల్యే తన కార్యాలయం నుంచి ప్రభుత్వానికి వైద్య ఖర్చుల నిమిత్తం దరఖాస్తు చేయించడంతో వారికి 2 లక్షల 50 వేల రూపాయల విలువైన ఏల్ ఓ సి ముంజూరు అయింది.శనివారం ఎమ్మెల్యే పికెట్ లోని తన క్యాంపు కార్యాలయంలో రమాదేవి గారికి మంజూరు అయిన ఏల్ ఓ సి ని వారి కుటుంబ సభ్యులకు అందజేసి రమాదేవి గారు త్వరగా కోలుకుని తిరిగి ఆరోగ్యకరమైన జీవనం కొనసాగించాలని మనసారా ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను పొందాలని, కాంగ్రెస్ ప్రభుత్వం కార్పోరేట్ వైద్యానికి ధీటుగా ప్రభుత్వ వైద్య సేవలు అందిస్తుందని, కార్పోరేట్ హాస్పిటల్స్ కి వెళ్లి అప్పులపాలు కావద్దని, అందరూ మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ హాస్పిటల్స్ కి వెళ్ళాలని అన్నారు.ఏల్ ఓ సి ని అందజేసిన సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మురళీ ముదిరాజ్ ఉన్నారు

# కీసర పిఎస్ లో అవినీతి నిరోధక శాఖ దాడి

## రెడ్ హ్యాండెడ్ దొరికినా హోంగార్డ్ నాగేష్...




**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర పోలీస్ స్టేషన్లో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు శనివారం దాడులు నిర్వహించి హోంగార్డ్ నగేష్ను లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు.మృతుడు తోటకూర మహేష్ పోస్ట్మార్టం రిపోర్ట్ అందించాలంటే మొదట రూ.2 లక్షలు ఇవ్వాలని నగేష్ డిమాండ్ చేసినట్లు మృతుడి మేనల్లుడు శరత్ ఆరోపించారు. గాంధీ ఆసుపత్రి డాక్టర్ సందీప్ పేరు చెప్పి రిపోర్ట్ త్వరగా తెప్పించాలంటే డబ్బులు అవసరమని నమ్మబలికినట్లు తెలిపారు.నెలలు గడిచినా రిపోర్ట్ అందకపోవడంతో చివరకు రూ.40 వేలుకు ఒప్పందం కుదిరినట్లు సమాచారం. మొదట రూ.5 వేలు తీసుకున్న నగేష్, రెండో విడతగా రూ.35 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్హ్యాండెడ్గా పట్టుకున్నట్లు తెలిసింది.తోటకూర మహేష్ మృతి చెందిన నాలుగు నెలలు గడిచినా పోస్ట్మార్టం రిపోర్ట్ ఇవ్వలేదని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.నగేష్ను అదుపులోకి తీసుకున్నఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ ఘటన కీసర పీఎస్లో సంచలనం రేపింది.

# ప్రాథమిక పాఠశాల నందికందిలో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేల ఎన్.శంకర్

## - మండల విద్యాధికారి



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలములోని శనివారం రోజున నందికంది ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.స్వయం పరిపాలన దినోత్సవంలో డీఈవో గా బి.భరత్ ఎంఈఓ గా యశస్విని కాంప్లెక్స్ హెచ్ఎం గా అబ్దుల్లా హెచ్.ఎం గా వికాస్ ఓఎస్ గా వై.భరత్ మిగతా కొందరు విద్యార్థులు టీచర్స్ గు వ్యవహరించారని తెలిపారు,అనంతరం ముగింపు కార్యక్రమం పాఠశాల హెచ్.ఎం. బసవయ్య అధ్యక్షతన జరిగిందని, ముఖ్య అతిథిగా తాను మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి, ఉన్నత స్థానంలో ఉండాలని, పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, విద్యార్థులకు సూచించడం జరిగిందని తెలిపారుఈ కార్యక్రమంలో పాఠశాల ఏఎపిసి ఛైర్పర్సన్ వి.హంసమ్మ, ఉపాధ్యాయులు నారాయణ,వెంకటేశ్వర్, సుదర్శనం,సిఆర్పిలు , ఝాన్సీరాణి మరియు విద్యార్థులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# గౌతమ్ మోడల్ స్కూల్లో ఘనంగా సైన్స్ ఎక్స్ పో అకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు





**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కుషాయిగూడ విద్యార్థులలో సామాజిక సమగ్ర అవగాహణను పెంపొందించి సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు (సైన్ఎక్స్పో) ఎంతగానో దోహదం చేస్తాయని కుషాయిగూడ సిఐ భాస్కర్ రెడ్డి అన్నారు. శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా కాప్రా గౌతమ్మోడల్ స్కూల్లో వైజ్ఞానిక ప్రదర్శన(సైన్ఎక్స్పో)ను కన్నుల పండువగా నిర్వహించారు. ఈప్రదర్శనలో విద్యార్థులు చేసిన వివిద కాళరూపాలు చూపరులను ఎంతగానో అకట్టుకున్నాయి. విద్యార్థులు ఆత్మవిస్వసంతో చేసిన ప్రసంగాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈసందర్భంగా సిఐ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపాయోగపడుతాయని పేర్కొన్నారు. ప్రతి ఏడాది ఇలాంటి ప్రదర్శనలు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రిన్సిపల్ శేషుకుమారి మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు విద్యాతో పాటు సైన్స్, మ్యాక్స్ ఎక్స్పో, శారీరక, మానసిక వికాసానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకన్న, పాఠశాల ప్రధానఉపాధ్యాయులు ఎంవి. శేషుకుమారి, వైస్ ప్రిన్సిపల్ గీత, ప్రైమరి ఇన్చార్జీ శ్రీలత, రాధిక, రాజేందర్, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# తారా కళాశాలలో జిల్లాస్థాయి వికసిత్భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమం



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో కేంద్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి వికసిత్భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్నినిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు.కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ సహకారముతో ఎన్ఎస్ఎస్ మరియు మేరా యువభారత్ సంగారెడ్డి ఆధ్వర్యంలో మొట్టమొదటిసారి తారా కళాశాలలో జరిగే జిల్లాస్థాయి వికసిద్భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని జిల్లాలోని 18 నుండి 25 సంవత్సరాల లోపు యువత పాల్గొనేటట్లు చూడాలని, తారా కళాశాలకు, సంగారెడ్డి జిల్లాకు మరియు తెలంగాణ రాష్ట్రానికి మంచి గుర్తింపును తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఐఏఎస్ జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ పోస్టర్ను రిలీజ్ చేసుకుంటూ తెలిపినారు. ప్రతిష్టాత్మకంగా మొదటిసారి నిర్వహించబడే ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం ప్రవీణ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్, కంప్యూటర్ డిపార్ట్మెంట్ అధిపతి డాక్టర్ నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అక్షర స్కూల్ సైన్స్ ఫెయిర్ ని ప్రారంభించిన రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా చిలకానగర్ డివిజన్ అక్షర స్కూల్ లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ లో మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.శనివారం జరిగిన అక్షర స్కూల్ సైన్స్ ఫెయిర్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా రజిత పరమేశ్వర్ రెడ్డి హాజరై విద్యార్థుల ప్రతిభను ఆసక్తిగా తిలకించి విద్యార్థులకు కొత్త ప్రోత్సాహాన్ని అందించారు.ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల ప్రతిభను గురించి వారినీ ఉన్నత సాయికి తీసుకెళ్లడం, ఉపాధ్యాయ వృత్తి ఎంతో కీలకమని ప్రశంసించారు., విద్యార్థులు పుస్తకాలు చదివిన విజ్ఞానాన్ని ప్రాజెక్టు రూపంలో చూపడం చిన్న విషయం కాదని. ప్రతి ప్రదర్శనలో విద్యార్థుల ఆలోచన శక్తి పరిశీలన సామర్థ్యం, సృజనాత్మకత స్పష్టంగా కనిపించిందని అన్నారు, ఇవి మన దేశ భవిష్యత్తుకు మంచి సాకేతాలు ఇస్తాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అక్షర హైస్కూల్ ప్రిన్సిపాల్ రాజు, సల్ల ప్రభాకర్ రెడ్డి,విజయేందర్ రెడ్డి, రాంరెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి,మరియు స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

# నేడే బాజా సే ఇండియా ఫైనల్ రేసింగ్ బగ్గీలా పోటీలు

**-బ్రేక్ టెస్ట్ లో 35 బగ్గీలు అర్హత సాధించి పోటీలకు సై అంటున్న బగ్గీలు.**
**-బి వి ఆర్ ఐ టి సమక్షంలో ఫైనల్ రేసింగ్ బగ్గీలా పోటీలకు సర్వం సిద్ధం.**




**నర్సాపూర్, వాస్తవ తెలంగాణ//** నర్సాపూర్ పట్టణ సమీపంలోని బి.విరాజ్ ఇంజనీరింగ్ కళాశాలలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న మెకానికల్ బాజా సే ఇండియా 2026 బగ్గీలా పోటీలు నిర్వహించడం జరిగింది మెకానికల్ బాజా సే ఇండియా బగ్గిల పోటీల్లో భాగంగా శనివారం 3వ రోజు స్టాటిక్, డైనమిక్ ఈవెంట్స్ సబ్జెక్టు ప్యానల్ డిస్కషన్స్ బ్రేక్ టెస్ట్ వంటి పలు అంశాలపై పోటీ పరీక్షలు నిర్వహించగా ఈ మెకానికల్ బజా సే ఇండియా 2026 ఫైనల్ రేసింగ్ పోటీలకు 42 వాహనాలు టెక్నికల్ ఇన్స్పెక్షన్ను పూర్తి చేయగా, అందులో 35 బగ్గీ వాహనాలు మాత్రమే ఫైనల్ రేసింగ్ పోటీలకు అర్హత సాధించాయని . ఎం బాజా సే ఇండియా కన్వీనర్ అలీ సయ్యద్ ,జాయింట్ కన్వీనర్ డాక్టర్ వేముల మురళీకృష్ణ , బివి రాజు ఇంజనీరింగ్ కళాశాల నిర్వాహ ప్రతినిధులు తెలిపారు నేటి ఫైనల్ రేసింగ్ బగ్గీలు పోటీలకు సర్వం సిద్ధమై పోటీలకు సై అంటున్న మెకానికల్ బాజా బగ్గీలు . నేటి ఫైనల్ రేసింగ్ మెకానికల్ బాజా సే ఇండియా పోటీలలో విజేతలుగా నిలిచేది ఎవరో వేచి చూడాలి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ దూబే, డైరెక్టర్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్, బాలాజ్ సుబ్రమణ్యం, చెర్మన్, ఆర్గనైజింగ్ కమిటీ, డాక్టర్ కె.సి.వోరా మేనేజర్, బి బాపిరాజు , ఏవో టిఎల్ఎన్ సురేష్ ఆయా రాష్ట్రాల మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## అప్పుల భారంతో మసకబారిన ఆశలు... కుటుంబాన్ని కన్నీటి సముద్రంలో ముంచిన ఘటన

**- యూనిటీ బ్యాంక్ మేనేజర్ మృతి -- పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభం**



**పేట్ బషీరాబాద్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** ఆర్థిక ఒత్తిడులు ఓ కుటుంబాన్ని విషాదంలో ముంచిన దుర్ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. అప్పుల భారంతో తీవ్ర మనస్తాపానికి లోనైన యూనిటీ బ్యాంక్ మేనేజర్ ముప్పాల రేవంత్ కుమార్ ( 38) తన నివాసంలో ప్రాణాలు కోల్పోయిన ఘటన స్థానికంగా కలకలం రేపింది.స్వస్థలం తిరుపతి అయిన రేవంత్ కుమార్ నాలుగు సంవత్సరాల క్రితం కుటుంబ సమేతంగా హైదరాబాద్కు వచ్చి స్థిరపడ్డారు. ప్రస్తుతం కుత్బుల్లాపూర్ పరిధిలోని పద్మానగర్ ఫేజ్--2లో నివసిస్తూ యూనిటీ బ్యాంక్లో మేనేజర్గా విధులు నిర్వహిస్తున్నారు. భార్య, చిన్నారులతో కలిసి సాదాసీదా జీవితం గడుపుతున్న ఆయన కుటుంబ అవసరాల నిమిత్తం వివిధ వ్యక్తుల వద్ద అప్పులు చేసినట్లు తెలిసింది. కాలక్రమేణా అప్పులు పెరుగుతూ ఉండటంతో వాటిని తీర్చలేక తీవ్ర ఆర్థిక ఒత్తిడికి గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో 27-02-2026 న ఇంట్లో ఎవరూ లేని సమయంలో అనూహ్యంగా ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు వెల్లడించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలనలు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

ఈ ఘటనతో పద్మానగర్ ఫేజ్--2లో విషాద వాతావరణం నెలకొంది. కుటుంబానికి అండగా నిలిచిన రేవంత్ కుమార్ ఆకస్మిక మరణంతో భార్య, చిన్నారులు తీవ్ర ఆవేదనలో మునిగిపోయారు. ఆర్థిక సమస్యలు వ్యక్తుల జీవితాలను ఎంతగా ప్రభావితం చేస్తాయో ఈ ఘటన మరోసారి చాటి చెప్పిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# కుత్బుల్లాపూర్‌లో సమగ్ర క్రీడా ప్రాంగణం కోసం వినతి



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** ఆకుల సతీష్ టీం ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సర్వే నం. 307, గాజుల రామారం గ్రామంలో ఉన్న మొత్తం 317 ఎకరాల ప్రభుత్వ భూమిలో కనీసం 20 ఎకరాలను సమగ్ర క్రీడా ప్రాంగణంగా కేటాయించాలని కుత్బుల్లాపూర్ ఎమ్మార్వో కి వినతిపత్రం సమర్పించారు.నిజాంపేట్ మరియు కుత్బుల్లాపూర్ ప్రాంతాల్లో జనాభా వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో యువతకు, పిల్లలకు తగిన క్రీడా సదుపాయాలు లేకపోవడం గమనార్హం. ప్రజల మానసిక, శారీరక ఆరోగ్యం మెరుగుపడేందుకు మరియు యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు ఆధునిక సదుపాయాలతో కూడిన సమగ్ర క్రీడా ప్రాంగణం అత్యవసరమని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ భూమిలో ఒక భాగాన్ని ప్రజా ప్రయోజనాల కోసం క్రీడా మైదానంగా కేటాయించాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నల్లా జై శంకర్ గౌడ్, అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ గ్రామర్ హై స్కూల్ సైన్స్ ఫెయిర్ ని ప్రారంభించిన రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ డివిజన్లో భరత్ నగర్ లో సాగర్ గ్రామర్ హైస్కూల్ ఏర్పాటు చేసిన సైన్స్ లో మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.శనివారం జరిగిన సాగర్ గ్రామర్ హై స్కూల్ సైన్స్ ఫెయిర్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా రజిత పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల ప్రతిభను గురించి వారినీ ఉన్నత సాయికి తీసుకెళ్లడం, ఉపాధ్యాయ వృత్తి ఎంతో కీలకమని ప్రశంసించారు, విద్యార్థులు పుస్తకాలు చదివిన విజ్ఞానాన్ని ప్రాజెక్టు రూపంలో చూపడం చిన్న విషయం కాదని. ప్రతి ప్రదర్శనలో విద్యార్థుల ఆలోచన శక్తి పరిశీలన సామర్థ్యం, సృజనాత్మకత స్పష్టంగా కనిపించిందని అన్నారు, ఇవి మన దేశ భవిష్యత్తుకు మంచి సాకేతాలు ఇస్తాయని పేర్కొన్నారు .
ఈ కార్యక్రమంలో సాగర్ గ్రామర్ స్కూల్ ప్రిన్సిపాల్ బాట్కిర్ ధన్నాగర్ స్వప్న ప్రభాకర్ రెడ్డి, శివరాత్రి యాదగిరి, డానియల్, , విజయేందర్ రెడ్డి, మరియు స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ




**చౌటకూర్// వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి ఫిబ్రవరి 28** చౌటకూర్ మండలం బొమ్మరెడ్డిగూడెలో గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాల లో శనివారం నాడు స్వయం పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు విద్యార్థులు ఉపాధ్యాయులుగా అధికారుల వ్యవహరించి అలరించారు విద్య శాఖ మంత్రి గా సాయిరాం, జిల్లా కలెక్టర్ గా ధన్సింగ్, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారిగా మణిదీప్, డీఈఓగా సందీప్, తహసీల్దార్ దినేష్,,ఎంఈఓగా సందీప్,ప్రధానో ఉపాధ్యాయులుగా బన్నీ, ఉపాధ్యాయులుగా వంశీకృష్ణ, జస్వంత్,రోహన్,విజయ్ కుమార్, మణికంఠ, శ్రీకాంత్ పంతు నాయక్, చరణ్, ప్రకాష్,మహేష్, దుర్గాప్రసాద్ ప్రేమ్ కుమార్, దినేష్,లక్ష్మణ్ చంటి సచిన్,రాకేష్, కిరణ్,వికాస్, కార్తీక్ శివాజీ,అశ్విన్,రాహుల్ వ్యవహరించారు ప్రతిభ కనబరాచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో వార్డెన్ భవాని, ఉపాధ్యాయులు బాబ్య, జ్యోతి, అనురాధ, ఆంజనేయులు, సురేందర్, విగేష్, మురళి గౌడ్, జోగినాథ్, సోనేష్ నాయక్ శ్రవంతి, జైపాల్, రవి శ్రీనివాస్,గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్,గణపతి, అబిలాష్ కిట్టు లు పాల్గొన్నారు

# ఖమ్మం భూదాన్ బాధితులపై ప్రభుత్వ దౌర్జన్యం -- కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రాదు: ఎంపీ ఈటల రాజేందర్

**- ప్రభుత్వ ధన దాహానికి పేదలే బలి -- ఇళ్ల కూల్చివేత దుర్మార్గం: ఏనుగు సుదర్శన్ రెడ్డి**
**- భూదాన్ బాధితుల కన్నీళ్లపై ప్రభుత్వం నిర్లక్షణ్యం**
**- నిద్రలో ఉన్న ప్రజల ఇళ్ల కూల్చివేత దుర్మార్గం**
**- ప్రభుత్వ ధన దాహానికి బలైన పేదల జీవితం**
**- ఇళ్లు కూల్చి స్వర్గస్తులైన వారి ఫోటో జ్ఞాపకాలను ధ్వంసం చేయడం సిగ్గుచేటు**
**- కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాదని మంత్రులు,ఎమ్మెల్యేలు దొరికినంత దోచుకుంటున్నారు**
**- చిన్నారుల చదువులు, కుటుంబాల భవిష్యత్తు నాశనం**



**ఘాట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఘాట్కేసర్ సర్కిల్ మల్కాజ్ గిరి నియోజక వర్గం కంటెస్టెంట్ ఏనుగు సుదర్శన్ రెడ్డి ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో భూదాన్ బాధితుల పరామర్శలో భాగంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షులు కోటేశ్వరరావు తో కలిసి మేడ్చల్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు గొంగళ్ళ బాలేష్ తో కలిసి భూదాన్ బాధితులను పరామర్శించారు. ప్రభుత్వ చర్యల వల్ల తీవ్రంగా నష్టపోయిన కుటుంబాలను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాదని, ప్రస్తుతం ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలు దొరికినంత దోచుకుంటున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఉదయం ప్రజలు నిద్రలో ఉన్న సమయంలో వచ్చి ఇళ్లను కూల్చి వేయడం దుర్మార్గపు చర్యగా అభివర్ణిస్తూ ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు.ప్రభుత్వ ధన దాహానికి భూదాన్ బాధితులు బలవుతున్నారని, చిన్న పిల్లల చదువులు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులు ఇలా ఎంతోమంది నిరాశ్రయులుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన చిన్నారుల జ్ఞాపకార్థం కోసం తీసుకున్న ఫోటోలను కూడా ధ్వంసం చేయడం అమానుష చర్య అని, ఇది ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు.భూదాన్ బాధితులకు బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి సమస్యల పరిష్కారం కోసం చివరి వరకు పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల ఆస్తులు, ప్రాణాలపై దాడి చేసే ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# రాంపల్లి డబుల్ బెడ్ రూం లలో పలు సమస్యల పరిష్కారానికి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ఫిర్యాదులు.



**- సానుకూలంగా సమాధానం ఇచ్చినా సంబంధిత అధికారులు.**

**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారం డివిజన్ రాంపల్లి డబుల్ బెడ్ రూమ్ 6240 కుటుంబ సభ్యులకు,మేము( RRRTRV )ట్రిపుల్ ఆర్ టి ఆర్ వి సోషల్ వెల్ఫేర్ ఫౌండేషన్, రాంపల్లి డబుల్ బెడ్ రూమ్ మరియుడి బి అర్ ఎస్ తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ యొక్క పీడీ మరియు డీటిడబ్ల్యుఓ శారదా ని ఆంగన్వాడీ సెంటర్ ప్రారంభం విషయమై కలవడం జరిగింది.ఆంగన్వాడీ సెంటర్ ప్రారంభానికి శారద సానుకూల హామీ ఇచ్చారు.అలాగే జిల్లా వైద్య మరియు ఆరోగ్య కార్యాలయం సూపరింటెండెంట్ ని కూడా కలసి, రాంపల్లి డబుల్ బెడ్ రూమ్ బస్తీ దవాఖానాలో పెండింగ్‌లో ఉన్న విద్యుత్ సమస్యలు మరియు ఇతర వైద్య సంబంధిత పనుల గురించి చర్చించడం జరిగింది. పై విషయంలో కూడా సానుకూల స్పందన లభించింది. మరియు ఈ అంశాన్ని కలెక్టర్ కార్యాలయానికి పంపించినట్లు తెలియా వచ్చింది.మన కాలనీ అభివృద్ధి కోసం మేము నిరంతరం కృషి చేస్తున్నాము అని ఒక ప్రకటన లో సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

# జీడిమెట్లలో నకిలీ వాహన బీమా రాకెట్ గుట్టురట్టు

**- తొమ్మిది మంది అరెస్ట్ -- భారీగా నకిలీ పాలసీలు, స్టాంపులు, ఎలక్ట్రానిక్ పరికరాలు స్వాధీనం**





కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.....
జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ వాహన బీమా పాలసీలు తయారు చేసి ప్రజలను మోసం చేస్తున్న సంఘటిత ముఠాను పోలీసులు బట్టబయలు చేశారు. ప్రత్యేక దాడుల్లో తొమ్మిది మందిని అరెస్ట్ చేసి, నకిలీ పత్రాలు, స్టాంపులు, కంప్యూటర్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఫిబ్రవరి 27న రీలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ అధికృత ప్రతినిధి శ్రీ మృణాల్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ ప్రారంభమైంది. ఎన్ఎల్బి నగర్, జీడిమెట్ల ప్రాంతాల్లో ప్రముఖ బీమా సంస్థల పేర్లతో నకిలీ వాహన బీమా పాలసీలు తయారు చేసి విక్రయిస్తున్నట్లు సమాచారం అందింది. ఈ మేరకు జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నం. 183/2026 కింద భారతీయ న్యాయ సంహిత (దీఎూ) సెక్షన్లు 318(4), 338, 336(3), 340(2) తీ/ష 3(5) ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ప్రత్యేక బృందం దాడిఅదే రోజు ప్రత్యేక పోలీస్ బృందం ఎన్ఎల్బి నగర్‌లో సోదాలు నిర్వహించి రగుల రవి, శివ కుమార్, ఎస్. కుర్తి మాణిక్యరావు, కోత బాబు రావు, రగుల మహేష్, తడకల గిరిధర్ గౌడ్, మోర నరసింహ, కుండుమగరి నాగరాజు, జెర్పుల కిషన్‌లను అదుపులోకి తీసుకుంది. సోదాల్లో వివిధ బీమా కంపెనీల పేర్లతో ముద్రించిన నకిలీ పాలసీ పత్రాలు, రబ్బర్ స్టాంపులు, సీల్స్, కంప్యూటర్ సిస్టమ్, ప్రింటర్, మానిటర్, పలు మొబైల్ ఫోన్లు, నకిలీ పత్రాల తయారీకి ఉపయోగించే ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన వస్తువుల పరిమాణం చూస్తే ఈ ముఠా వ్యవస్థీకృతంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.రీన్యువల్ అవసరమున్న వారే టార్గెట్‌పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం, వాహన బీమా గడువు ముగిసే సమయానికి అత్యవసరంగా రీన్యువల్ చేసుకోవాల్సిన వాహన యజమానులను ఈ ముఠా లక్ష్యంగా చేసుకునేది అని తెలిపారు. తక్కువ ప్రీమియంతో తక్షణ పాలసీ ఇస్తామని నమ్మబలికి డబ్బులు వసూలు చేసి నకిలీ పత్రాలు అందించేవారు. ఈ విధంగా జారీ చేసిన నకిలీ పాలసీల కారణంగా ప్రమాదాలు జరిగినప్పుడు క్లెయిమ్‌లు తిరస్కరించబడే ప్రమాదం ఉండటంతో వాహన యజమానులు తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని అధికారులు హెచ్చరించారు. అలాగే బీమా సంస్థలకు కూడా నష్టం కలిగే అవకాశముందని తెలిపారు.దర్యాప్తు కొనసాగుతోందిఅరెస్ట్ చేసిన నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ రాకెట్‌కు మరికొందరు సహచరులు ఉన్నారా, ఇప్పటికే ఎంతమంది బాధితులు ఉన్నారు అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. వాహన యజమానులు బీమా పాలసీలు కొనుగోలు చేసే ముందు సంబంధిత సంస్థల అధికారిక వెబ్‌సైట్లు లేదా అధికృత ఏజెంట్ల ద్వారా ధృవీకరించుకోవాలని, అనుమానాస్పద ఆఫర్లపై అప్రమత్తంగా ఉండాలని పోలీసులు ప్రజలకు సూచించారు.

# ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఎక్సైజ్ సిబ్బంది ప్రతిభ

**- హిమాచల్ ప్రదేశ్‌లో జాతీయ స్థాయిలో మెరిసిన కూకట్‌పల్లి ఎక్సైజ్ కానిస్టేబుల్ ఎం. శేఖర్‌కు రజతం -- ఎస్టీఎఫ్ హైదరాబాద్‌కు చెందిన చరణ్‌కు కాంస్యం**




కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...
దేశవ్యాప్తంగా నిర్వహించిన ప్రతిష్టాత్మకమైన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ రెజ్లింగ్ ఛాంపియన్షిప్ 2025-26 పోటీల్లో తెలంగాణ ఎక్సైజ్ శాఖ సిబ్బంది విశేష ప్రతిభ కనబర్చారు. పడ్డల్ స్టేడియం లోని ఇండోర్ హాల్‌లో ఫిబ్రవరి 26 నుండి 28 వరకు జరిగిన ఈ జాతీయ స్థాయి పోటీల్లో కూకట్‌పల్లి ఎక్సైజ్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం. శేఖర్ రజత పతకాన్ని సాధించగా, ఎస్టీఎఫ్ హైదరాబాద్‌కు చెందిన కానిస్టేబుల్ చరణ్ కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. హిమాచల్ ప్రదేశ్ యువజన సేవలు ద క్రీడాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల సివిల్ సర్వీసెస్ విభాగాలకు చెందిన క్రీడాకారులు హాజరయ్యారు. కఠినమైన పోటీ మధ్య ఎం. శేఖర్ అద్భుతమైన పోరాటంతో ఫైనల్ వరకు దూసుకెళ్లి రజత పతకాన్ని అందుకోవడం గర్వకారణంగా మారింది. అదే విధంగా చరణ్ తన బల మైన ప్రదర్శనతో కాంస్య పతకాన్ని సాధించి తెలంగాణ ఎక్సైజ్ శాఖకు పేరు తీసుకొచ్చారు. దేశ స్థాయిలో నిర్వహించే సివిల్ సర్వీసెస్ క్రీడా పోటీల్లో తెలంగాణ ఎక్సైజ్ శాఖకు చెందిన సిబ్బంది విజయాలు సాధించడం శాఖకు గౌరవప్రదమైన విషయమని అధికారులు పేర్కొన్నారు. ఎం. శేఖర్ కూకట్‌పల్లి ఎక్సైజ్ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వో పరిధిలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తుండగా, చరణ్ ఎస్టీఎఫ్ హైదరాబాద్ విభాగంలో సేవలందిస్తున్నారు. విధుల ఒత్తిడిలోనూ క్రీడల్లో ప్రతిభ చూపడం అభినందనీయమని సహచర సిబ్బంది ప్రశంసించారు. విజేతలను సహచరులు, ఉన్నతాధికారులు భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో కూడా మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# పేదల వైద్యానికి ప్రభుత్వం భరోసా -- కుత్బుల్లాపూర్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి**



కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....
పేదల వైద్య అవసరాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని 283వ డివిజన్ బి.జె.ఆర్ నగర్‌కు చెందిన ఎం.డి. నూర్జహాన్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శస్త్రచికిత్స కోసం అవసరమైన నిధులు లేక కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వారు ఇంచార్జిని సంప్రదించారు. వెంటనే స్పందించిన కొలన్ హన్మంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ కింద రూ. 1,75,000 (ఒక లక్ష డెబ్బై ఐదు వేల రూపాయలు) ఎల్వోసీ మంజూరు చేయించారు. మంజూరైన పత్రాలను బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నూర్జహాన్‌కు ఆయన స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పేదలకు సీఎం సహాయనిధి ఒక పెద్ద భరోసా అని, అత్యవసర వైద్య పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణ సహాయం అందిస్తోందని తెలిపారు. అవసరమైన వారు ధైర్యంగా ముందుకు వచ్చి నియోజకవర్గ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు నిజంగా పేద కుటుంబాలకు ఊరటనిస్తున్నాయని నాయకులు అభిప్రాయపడ్డారు.

# మర్యాదపూర్వకంగా రాష్ట్ర మంత్రివర్యులు పోనాం ప్రభాకర్ ని కలిసిన గుమ్మడి మధుసూదన్ రాజ ముదిరాజ్



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు కుత్బుల్లాపూర్ నియోజక వర్గం. జీడిమెట్ల 132 డివిజన్ తెలంగాణ ఉద్యమ నాయకుడు టి.ఆర్.ఎస్ (బి.ఆర్.ఎస్) మూల స్తంభమైనే గ్రేటర్ హైదరాబాద్ బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుమ్మడి మధుసూదన్ రాజు ముదిరాజ్ . ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనకు ఆకర్షితులై బి.ఆర్.ఎస్ పార్టీని వదిలి కొలను హనుమంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థము పుచ్చుకొని. కాంగ్రెస్ కాండ్వాను కప్పుకున్న సందర్భంలో మేడ్చల్ మల్కాజిగిరి డి.సి.సి ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రివర్యులు పొనం ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిసిన గుమ్మడి మధుసూదన్ రాజు. ఈ కార్యక్రమంలో .కాంగ్రెస్ నాయకులు రంగయ్య . కూన నవీన్ కుమార్ గౌడ్ . రమేష్ . మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బహదూర్పల్లిలో ఘనంగా విజయ గణపతి స్వామి ఆలయ ప్రతిష్ఠ

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు శంభీపూర్ క్రిష్ణ -- భక్తులతో కలసి కుంభాభిషేక మహోత్సవంలో సందడి**



**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ పరిధిలోని బహదూర్పల్లి డివిజన్ వినాయక్ నగర్ ఇందిరమ్మ కాలనీలో శ్రీశ్రీశ్రీ విజయ గణపతి స్వామి ఆలయ ప్రతిష్ఠాపన కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు శంభీపూర్ క్రిష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రతిష్ఠ, కుంభాభిషేక మహోత్సవ వేడుకల సందర్భంగా వేద మంత్రోచ్చారణల నడుమ కార్యక్రమం నిర్వహించగా, ప్రాంతీయ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శంభీపూర్ క్రిష్ణ మాట్లాడుతూ విజయ గణపతి స్వామి ఆలయ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆలయం ప్రాంతీయ ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రంగా మారాలని, భక్తుల సంకల్పాలు నెరవేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు ఎల్లుగారి సత్యనారాయణ, శివనూరి మల్లేష్, ప్యాక్స్ డైరెక్టర్ జీతయ్య, దుండిగల్ సర్కిల్ యూత్ అధ్యక్షుడు మైసిగారి శ్రీకాంత్, సత్తయ్య గౌడ్, సోమయ్య, వెంకట్ రావు, శ్యామ్ రావు, మోహన్ రావు, మధు జోగి, శంకర్, వెంకటయ్య, ఖలీం, సద్దాం, శివరామరాజు, ధర్మారెడ్డి, రవి నాయక్, చందు తదితర స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.ఆధ్యాత్మిక వాతావరణంలో సాగిన ఈ కార్యక్రమం ప్రాంతంలో భక్తి ఉత్సాహాన్ని నింపగా, ఆలయ కమిటీ సభ్యులు కార్యక్రమ విజయవంతానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# 'జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇప్పించేందుకు కృషి'

**- నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి**



నల్లగొండ, ఫిబ్రవరి 28 : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇప్పించేందుకు చొరవ తీసుకుంటానని నల్లగొండ కార్పొరేషన్ తొలి మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ముందుంటానని ఆమె హామీ ఇచ్చారు. నల్లగొండ నగర తొలి మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి దంపతులను శనివారం నల్లగొండ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అభినందించి సత్కరించారు. ప్రెస్ క్లబ్ మెమెంటో ను అందజేశారు. ఈ సందర్భంగా నల్లగొండ పట్టణంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను మేయర్ దృష్టికి తీసుకువెళ్లారు.ఏళ్ల తరబడి జిల్లా కేంద్రంలో పని చేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. నగర తొలి మేయర్‌గా రికార్డు సృష్టించిన చైతన్య శ్రీనివాస్ రెడ్డికి నగర అభివృద్ధి విషయంలో సంపూర్ణ సహకారం అందిస్తామని జర్నలిస్టులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్రెడ్ల చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వంగాల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి గుండాల యాదగిరి, ఉపాధ్యక్షులు యాదయ్య, మదనాచారి, కార్యదర్శులు వరకాంతం కిరణ్ రెడ్డి, లింగయ్య, సహాయ కార్యదర్శులు మహమ్మద్ సయ్యద్, నత్తి ఉపేందర్, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు సోమ శేఖర్, అశోక్ కుమార్, భాస్కర్, వెంకన్న, రవి, శ్రీను, కృష్ణ పాల్గొన్నారు.

# కామ్రేడ్ దుర్గయ్యకు అశ్రునివాళి

**- సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి సహా రాష్ట్ర నేతల సంతాపం -- పేదల పక్షపాతి కోల్పోవడం తీరని లోటు**



కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..
భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కొత్తలాపూర్ మండలం మాజీ సహాయ కార్యదర్శి, దళిత కుల పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్షులు కామ్రేడ్ దుర్గయ్య మృతి పట్ల పార్టీ శ్రేణుల్లో తీవ్ర విషాదం నెలకొంది. ఆయన మృతదేహానికి శనివారం సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈటి నరసింహ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్ బోస్ తదితరులు కూడా పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. దుర్గయ్య మృతి పార్టీకి మాత్రమే కాకుండా పేద ప్రజలకు, స్థానిక సమాజానికి తీరని లోటని నేతలు పేర్కొన్నారు. దుర్గయ్య తండ్రి నుండి వారస త్వంగా పార్టీ భావజాలాన్ని స్వీకరించి అనేక పదవుల్లో సేవలం దించారని, ముఖ్యంగా పేదల సమస్యలపై ఎప్పుడూ ముందుం డేవారని నాయకులు స్మరించారు. స్మశాన వాటికలో పేదవారికి తక్కువ ఖర్చుతో దహన సంస్కారాలు జరిగేలా చూసి, ఎవరూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా సహకరించేవారని ఆయన సేవలను కొనియాడారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో ఆయనకు మంచి పేరు, గౌరవం ఉన్నట్లు నేతలు పేర్కొన్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపకపోవడం వల్ల అనారోగ్యంతో ఆయన మృతి చెందడం బాధాకరమని, దుర్గయ్య కుటుంబానికి సిపిఐ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దామోదర్ రెడ్డి, సాయిలు గౌడ్, ఏసురత్నం, మండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శులు హరినాథ్, రాములు, ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, ప్రజానాట్యమండలి అధ్యక్షులు ప్రవీణ్, బాబు, యువజన కార్యదర్శి వెంకటేష్, సిపిఐ నాయకులు సాధనంద్, నర్సింహారెడ్డి, సాయిలు, సహదేవ రెడ్డి, మహిళా సమాఖ్య అధ్యక్షులు హైమావతి, సత్యవతి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పార్టీ కార్యకర్తలు జెండాలు పట్టుకొని ర్యాలీ నిర్వహించి, కామ్రేడ్ దుర్గయ్య సేవలను స్మరించుకున్నారు. ప్రాంతీయ ప్రజలు, కార్యకర్తలు వందలాది మంది హాజరై నివాళులు అర్పించారు.